సంచలన సాయంకాల పత్రిక

# సత్యం

https://www.satyamdaily.net/

శనివారం 2-11-2024

సంపుటి: 20 సంచిక: 186

పేజీలు: 4 వెల: రూ.1



## వరదబాధితులకు ఎస్ఎస్ఆర్ సాయం

### - సీఎం చంద్రబాబుకు రూ.5లక్షల చెక్కు అందజేత -

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఎస్ఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వరద బాధితుల సహాయార్థం ఐదు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు చెక్కు అందుకొని సూర శ్రీనును అభినందించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు పరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. బాబు పాలన నచ్చి పేదలకు సాయం చేయాలని లక్ష్యంతోనే వరద బాధితుల కోసం ఈ చెక్కును అందించినట్టు చెప్పారు.

# ప్చ్.. శ్రీకాకుళం ఇంకా మారలేదు!



- ఐదేళ్ల వెనుకబాటుపై బాబు పెదవి విరుపు
- అరసవల్లి ఆలయ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్
- రింగ్‌రోడ్డుకు నిధులివ్వాలన్న ఎమ్మెల్యే
- కొత్త నాయకత్వానికే బాబు ఓటు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

శ్రీకాకుళం జిల్లా కేంద్రం ఇంకా ఇలానే ఉందా? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నిట్టూర్చారు. శుక్రవారం నగరానికి వచ్చిన ఆయన కొన్ని ప్రాంతాలను పరిశీలించి శ్రీకాకుళం ఇంకా అభివృద్ధి చెందక పోవడం బాధాకరంగా ఉందని, 2014-19 మధ్యలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కోసం ఇచ్చిన నిధులతో ఇప్పటికీ కలెక్టరేట్ పూర్తికాకపోవడం చూస్తుంటే మిగిలిన అభివృద్ధి పనుల పరిస్థితి ఏమిటో అర్థమవుతుందన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన చంద్రబాబునాయుడు శుక్రవారం రాత్రి స్థానిక జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలో ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్షించారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత నవ్యాంధ్రకు ప్రాతినిధ్యం వహించినప్పుడు తమ పాలనలో ఏ పనులు జరిగాయో ఇప్పటికీ వాటినే పూర్తి చేయకపోవడం, గడిచిన ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పనీ కొత్తగా నమోదు కాకపోవడం జిల్లా కేంద్రంలో తనకు కనిపించిందని చంద్రబాబు అన్నారు. పక్కనే ఉన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుతో మాట్లాడుతూ ఆయన ఎంపీ సెగ్మెంట్‌లో జిల్లా కేంద్రం కీలకం కాబట్టి సమగ్ర అభివృద్ధికి ఒక ప్రణాళికలను దూరదృష్టితో రూపొందించాలని, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని చంద్రబాబు తెలిపారు. స్థానిక శాసనసభ్యుడు గొండు శంకర్ మాట్లాడుతూ అరసవల్లిని మాస్టర్‌ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, కాకపోతే అందుకు పెద్ద ఎత్తున నిధులు అవసరమవుతాయని, వాటిని ఎలా సమకూర్చుకోవాలన్నదానిపై తనకు, రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడుకు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుకు అవగాహన ఉందని, అవకాశమిస్తే వివరిస్తారన్నారు. దీనికి చంద్రబాబు స్పందిస్తూ నిరభ్యంతరంగా చెప్పాలని కోరడంతో అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయ రికార్డుల ప్రకారం 58 ఎకరాలు నగరం నడిబొడ్డున ఉన్నాయని, అందులో అనేక భూములు అన్యాక్రాంతం అయిపోతున్నాయని, వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, ఆ మేరకు నిధులు అందజేయాలని కోరారు. 58 ఎకరాలు అమ్మితే ఎంత వస్తుందని చంద్రబాబు ప్రశ్నించడంతో రూ.100 కోట్లు పైబడి ధర పలుకుతుందని చెప్పారు. దీంతో ఆశ్చర్యపోవడం చంద్రబాబు వంతయింది. అన్ని నిధులతో ఒక్క అరసవల్లే కాదని, నగరానికి శాశ్వత ప్రాజెక్టులు కొన్ని నిర్మించవచ్చని, దీని మీద దృష్టి సారించాలని రామ్మోహన్‌నాయుడును కోరారు. 58 ఎకరాల్లో ఫలసాయం కింద కొంత మొత్తం ఆలయానికి వస్తుందని, దానితో కొందరి జీతభత్యాలు ఒడ్డెక్కుతున్నాయని, వారికి జీతాలు ప్రభుత్వం వైపు నుంచి చెల్లించే ఏర్పాట్లు చేస్తే అరసవల్లి అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందుతుందన్నారు. శ్రీకూర్మం ఆలయ అభివృద్ధికి కూడా కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న ప్రసాదం ప్రాజెక్టు నుంచి నిధులు మంజూరు చేసే వెసులుబాటు ఉందని, అయితే ఇందుకు దేశవ్యాప్తంగా పోటీ ఉన్నందున ముఖ్యమంత్రి చొరవ చూపించాలని గొండు శంకర్ కోరారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ 2014-19 మధ్య రింగ్‌రోడ్డు కోసం ప్రతిపాదనలు వచ్చాయని, ఇందుకు సంబంధించి భూసేకరణ కోసం నిధులు మంజూరు గడిచిన ఐదేళ్లలో జరగలేదా? అని ఆరా తీశారు. ఈ ప్రాజెక్టు పూర్తిగా అప్పట్లో అటకెక్కిపోయిందని, ప్రభుత్వం నుంచి నిధులిస్తామంటే దాన్ని పట్టాలెక్కిస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రికి తెలిపారు. రింగ్‌రోడ్డు ద్వారానే నగరం అభివృద్ధి చెందుతుందని, ఇందుకు సంబంధించి ముందుకే వెళ్లాలని చంద్రబాబు స్థానిక ఎమ్మెల్యేకు సూచించారు.

ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఉన్నవారితోనే పార్టీ భవిష్యత్ ప్రయాణం కొనసాగిస్తుందన్న సంకేతం చంద్రబాబు పర్యటన ద్వారా శుక్రవారం ఇవ్వగలిగారు. జిల్లాలో కొందరికి టిక్కెట్లను ఇవ్వడం మంచి నిర్ణయమేనని చంద్రబాబు మరోసారి బలంగా చెప్పారు. శ్రీకాకుళంలో గెలుపుగుర్రాలైన గొండు శంకర్, మామిడి గోవిందరావులకు టిక్కెటిచ్చి తాను తప్పు చేయలేదని నిరూపించానని, ఇద్దరూ నిరంతరం ప్రజల్లో మమేకమై పని చేస్తున్నారని కితాబిచ్చారు. ఇక 20 ఏళ్లుగా పార్టీ ఏ పని చెబితే ఆ పని చేసిన కలిశెట్టి అప్పలనాయుడుకు ఎంపీ టిక్కెటేమిటని చాలామంది ప్రశ్నించారని, కానీ ఇప్పుడు అప్పలనాయుడుకు డబుల్ జాక్‌పాట్ తగిలిందని, రెండు జిల్లాల్లో నియోజకవర్గాలకు ఎంపీగా ఉండటం చిన్న విషయం కాదన్నారు. గతంలో ఎప్పుడు జిల్లా పర్యటనకు వచ్చినా రాజకీయాలకు దూరంగా ఉన్న టీడీపీ నాయకులను కలవడమో, లేదూ అంటే పిలిపించుకొని మాట్లాడటమో చేసేవారు. కానీ ఈసారి స్వయంగా జిల్లా పార్టీ అధ్యక్షుడి పేరునే చంద్రబాబు ఎక్కడా ప్రస్తావించినట్లు కనపడలేదు. అలాగే మాజీమంత్రి గుండ అప్పలసూర్యనారాయణ దంపతుల పేరును కూడా ఎక్కడా ప్రస్తావించలేదు. అరసవల్లి ఆలయ అభివృద్ధి టాపిక్ నడిచినా, ఎక్కడా వీరిద్దరి పేర్లను చంద్రబాబు తెర మీదకు తీసుకురాలేదు. మరోవైపు ప్రస్తుతం ఉన్న నాయకత్వం బలంగా ఉందన్న భావనతోనే ఉన్నారు.

ప్రజానేత స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు గారి

12వ వర్ధంతి



కీ॥శే॥ కింజరాపు ఎర్రన్నాయుడుగారు

కేంద్ర మాజీ మంత్రివర్యులు, శ్రీకాకుళం జిల్లా (1957- 2012)

నాన్న - అమ్మ: కీ॥శే॥ కింజరాపు దాలినాయుడు - కళావతమ్మ

అమ్మమ్మ: కీ॥శే॥ చల్ల చిన్నమ్మి (కళావతమ్మ తల్లి),

మేనత్తలు: కీ॥శే॥ మెండ ఆదమ్మ, కీ॥శే॥ దోమ చిన్నమ్మి, కీ॥శే॥ బోర సుందరమ్మ

పెద్దనాన్న మరియు వారి కుటుంబసభ్యులు

కీ॥శే॥ కింజరాపు వెంకటరాములు, కింజరాపు గణేశ్వరరావు, చి॥ తేజ

కింజరాపు ప్రకాష్, కింజరాపు సూర్యప్రకాష్ (అమ్మారావు), సుగుణమ్మ, సాదామణి

ప్రజాభిమానమే ఆస్థిగా, స్వార్ధమెరుగని నాయకునిగా, అనునిత్యం ప్రజా ప్రయోజనాలకై పరితపిస్తూ, జిల్లా ప్రజలందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మీరు. మా ఆశలో మా శ్వాసలో మా కన్నీళ్లలో, మా చిరునవ్వులో మీ మధుర జ్ఞాపకాలు కదలాడుతూనే ఉన్నాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: విజయకుమారి

కుమారుడు - కోడలు - మనుమరాలు

కింజరాపు రామ్మోహన్‌నాయుడు B.Tech, MBA - శ్రీశ్రావ్య, B.Tech, చి॥ మిహిరఅన్విశివాంకృతి

కేంద్ర పౌరవిమానయాన శాఖామాత్యులు, శ్రీకాకుళం,
టి.డి.పి. జాతీయ ప్రధాన కార్యదర్శి

కుమార్తె - అల్లుడు - మనుమడు

ఆదిరెడ్డి భవాని M.S. Ex. MLA, రాజమండ్రి అర్బన్ - ఆదిరెడ్డి శ్రీనివాస్ B.Tech, MLA, రాజమండ్రి అర్బన్, చి॥ జయేష్‌నాయుడు

తమ్ముళ్లు - మరదళ్లు - వారి కుటుంబసభ్యులు

కింజరాపు హరివరప్రసాద్ Ex. PACS అధ్యక్షులు, కోటబొమ్మాళి - లలితకుమారి MPTC, నిమ్మాడ

కింజరాపు సురేష్, BBM, MBA, LLB సర్పంచ్ నిమ్మాడ - చారుమతి, B.Tech, MBA, LLB, LLM

చి॥ ఆయుష్‌నాయుడు

డా॥ కింజరాపు శ్రీనివాస్‌నాయుడు MD, DM Nephrology (NIMS), Hyd KYN Hospital Srikakulam - డా॥ షర్మిల, MD, DM Endocrinology Gandhi Hospital, Hyd KYN Hospital Srikakulam

చి॥ శ్రేష్టాశ్రీనివాస్

కింజరాపు ప్రభాకర్, M.Com., B.Ed., BL Rtd. Addl. DCP, CSB, Police Dept, VSP City - డా॥ అనితారాణి, BL LLM, Ph.D, Advocate

కింజరాపు అశోక్ MS in Canada, డా॥ కింజరాపు గౌతమ్‌బోస్ MBBS

కింజరాపు అచ్చెన్నాయుడు, B.Sc, MLA-Tekkali రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, సహకార శాఖామాత్యులు - విజయమాధవి, M.A Ex. సర్పంచ్ నిమ్మాడ

కింజరాపు క్రిష్ణమోహన్‌నాయుడు BBA, MS in UK, LLB (CL)

కింజరాపు తనూజ్ (దాలినాయుడు) B.Tech (CI)

అక్కచెల్లెళ్లు - బావలు - వారి కుటుంబసభ్యులు

బోర లక్ష్మి, Ex. MPTC, సాలిహుండాం - బోర వాసుదేవరావు Rtd. MEO, Gara

చక్కా మోహినీకుమారి M.Sc., B.Ed., టీచర్ - డా. చక్కా నారాయణరావు MS (ENT)

చి॥ చక్కా ప్రభావ్, చక్కా ప్రభాస్

బోర యుగంధర్ B.Tech - శాంతిప్రియ B.Tech

చి॥ బోర కిషన్‌సాయి

డా. బోర మురళీధర్ MBBS, DNB - డా. సృజన MBBS, MD

కేన్సరు వ్యాధి వైద్య నిపుణులు

చి॥ బోర భవమన్యు

మెండ ఆదిలక్ష్మి Ex. MPTC, బసివలస - కీ॥శే॥ సీతారామ్

మెండ చిరంజీవి

మెండ శ్రీనివాస్ సర్పంచ్, బసివలస - శ్రావణి B.Tech

చి॥ వేదాంత్ సోమినాయుడు, చి॥ జోష్నిక

మెండ దాసునాయుడు, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు

అంబటి అమ్మాజమ్మ - రంగారావు, ప్రిన్సిపాల్ గురజాడ బి.ఇడి కళాశాల

పంగ సీతామహాలక్ష్మి, B.Tech - శ్రావణ్‌కుమార్ B.Tech

పంగ మధురిమ, చి॥ పంగ వరేణ్య

అంబటి శ్రావణ్‌నాయుడు B.Tech - సాయి సింధు B.Tech

చి॥ అంబటి శౌర్యరామ్

చిన్నాన్నలు మరియు వారి కుటుంబ సభ్యులు

కీ॥శే॥ కింజరాపు క్రిష్ణమూర్తి - శార్వాణమ్మ, కింజరాపు రామక్రిష్ణప్రసాద్ SP, విజిలెన్స్

కీ॥శే॥ కింజరాపు విశ్వనాథం - కీ॥శే॥ రాజేశ్వరమ్మ, కింజరాపు క్రిష్ణమూర్తి BPM

కింజరాపు అచ్చెన్నాయుడు MA, BL., Advocate & Notary, గాలివ సుదీష్ణ

బావమరిది: దోమ మోహనరావు

పిన్ని: పల్లి సరోజనమ్మ

• ఎడిటోరియల్

# మూల్యం ఎవరు చెల్లించాలి?

నేడు విమానయానం కేవలం సంపన్నులు మాత్రమే కాదు. సాధారణ ప్రజలు కూడా చేస్తున్నారు. నిజానికి విమాన ప్రయాణికులలో వీరే అధికం. ఉపాధి, ఉద్యోగం, విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుంది. అప్పుడు విమానయానాన్నే ఎంచుకుంటారు. అంతటి ప్రాధాన్యతను సంతరించుకున్న దేశ విమాన సర్వీసులకు సంబంధించి ఈ మధ్యకాలంలో వస్తున్న బాంబుబెదిరింపులు సామాన్య ప్రజలను సైతం ఎక్కువగా ప్రభావితం చేశాయంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే బాంబు బెదిరింపులు, విమాన సర్వీస్‌ల రద్దు వల్ల విమానయాన సంస్థలకు కలిగే ఆర్థిక నష్టాన్ని సాధారణ ప్రయాణికులు భరించాల్సి ఉంటుంది. గత రెండు వారాలుగా, సోషల్ మీడియా ఖాతాల నుంచి వచ్చిన బెదిరింపుల కారణంగా విమానయాన సంస్థలకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. ఇప్పటికే 16 రోజుల్లో 400 పైగా ఫేక్ ఫోన్ కాల్స్ ద్వారా విమాన సర్వీసులకు బెదిరింపులు వచ్చాయి. పలు సర్వీసులు ఆలస్యమయ్యాయి. దీని ఖరీదు అక్షరాలా రూ.700 కోట్లు. చాలామందిని దారి మళ్లించి గమ్యాలకు చేర్చాల్సి వచ్చింది. ఎయిర్ ఇండియా, ఇండిగో, విస్తారా, ఆకాషా, స్పైస్ జెట్, అలయన్స్ ఎయిర్ మొదలైన వివిధ సర్వీసులకు వచ్చిన బెదిరింపులన్నీ నకిలీవని తేలింది. నిరంతర బెదిరింపు సందేశాల నేపథ్యంలో, విమానం లోపల, వెలుపల ప్రయాణీకులను తప్పనిసరిగా తనిఖీలు చేయాల్సి వుంటుంది. ఈ సంక్షోభం కోట్లాది రూపాయల భారాన్ని సృష్టిస్తుంది. సర్వీసు ఆలస్యమైతే దేశీయ విమానాలకు రూ.1.5 కోట్లు, అంతర్జాతీయ విమానాలకు రూ.5 నుంచి 5.5 కోట్ల వరకు అదనంగా ఖర్చు అవుతుంది. ఉదాహరణకు, ముంబై నుంచి న్యూయార్క్ వెళ్లే ఎయిర్ ఇండియా విమానాన్ని ఢిల్లీ విమానాశ్రయం ద్వారానే మళ్లించినప్పటికీ విమానయాన సంస్థకు రూ.3 కోట్ల నష్టం వాటిల్లింది. దేశీయ, విదేశీ విమానాశ్రయాలలో అత్యవసర ల్యాండింగ్, టేకాఫ్ ఛార్జీలు భరించాల్సి వచ్చింది. అమెరికాలోని జె.ఎఫ్.కె. విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు కనీసం నాలుగున్నర లక్షల రూపాయలు చెల్లించాల్సి వుంటుంది. టేకాఫ్ అయిన రెండున్నర గంటల లోపు అత్యవసర ల్యాండింగ్ అవసరమైతే, బోయింగ్ 777 వంటి పెద్ద విమానాలు కనీసం 100 టన్నుల ఇంధనాన్ని వినియోగించాల్సి ఉంటుంది. కంపెనీలకు 700 కోట్ల రూపాయలకు పైగా నష్టం వాటిల్లినట్లు తాజా అంచనా. ఈ నేపథ్యంలో కేరళతో పాటు దేశంలోని అన్ని ప్రధాన విమానాశ్రయాల్లో ఏవియేషన్ అధికారులు భద్రతాపరమైన నిబంధనలను కఠినతరం చేశారు. ఎయిర్‌లైన్ కంపెనీలు ఇచ్చిన హామీ ప్రకారం తమ గమ్యాన్ని చేరుకోలేని ప్రయాణికులు పరిహారం కోసం దావా వేస్తారు. ఇది ఆర్థికంగా కూడా నష్టదాయకమైనది. ఆశించిన ఉద్యోగం సాధించలేక, ఇంటర్వ్యూకు హాజరు కాలేక, పోటీ పరీక్ష రాయలేక, ఆలస్యం కారణంగా వ్యాపారంలో భారీగా నష్టపోయినవారు పరిహారం కోసం కోర్టును ఆశ్రయించడం సహజం. కంపెనీల విశ్వసనీయతకూ పెద్ద దెబ్బ. ఇప్పటి వరకు సాధించుకున్న ప్రతిష్ట మొత్తం తుడిచిపెట్టుకుపోతుంది. కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో కూడా ఎదురుదెబ్బలు తగిలే అవకాశం ఉంది. ఈ కంపెనీలు భవిష్యత్తులో ఈ నష్టాన్ని ప్రయాణికుల నుంచి వసూలు చేయడానికి ప్రయత్నిస్తాయి. ప్రయాణ ఛార్జీలు, ఇతర సర్వీస్ ఛార్జీలను విపరీతంగా పెంచడంతో పాటు, క్రమంగా నష్టాన్ని ప్రయాణికులపై మోపుతాయి. వీటిని అరికట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం, కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖపై ఉంది. ఈ బాంబు బెదిరింపుల కారణంగా ప్రయాణికులపై భారం మోపే ప్రయత్నాన్ని మొగ్గలోనే తుంచేయాల్సిన బాధ్యత కూడా వాటిపై ఉంది. అయితే, రెండు వారాలు గడుస్తున్నప్పటికీ ఎడతెగని ఈ బెదిరింపు సందేశాల కారణాన్ని కనుగొనడంలో కేంద్ర ప్రభుత్వ నిష్క్రియాపరత్వం దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. బెదిరింపు సందేశాలు పంపే వారి ప్రయాణంపై నిషేధం విధిస్తామని విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పడం మినహా ఈ విషయంలో ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఇందుకు సోషల్ మీడియా దిగ్గజాలు ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటాలను తప్పుబడుతున్నారు. బెదిరింపు సందేశాన్ని పోస్ట్ చేసిన వారి వివరాలను ఈ 'ఎక్స్', 'మెటా' అందజేయనందున నేరస్థులను పట్టుకోలేకపోయారనే వాదన ఏ విధంగానూ సమర్థనీయం కాదు. కొంతమంది నేరగాళ్లు సోషల్ మీడియా ద్వారా మన దర్యాప్తు సంస్థలను బెదిరిస్తుండగా, మోడీ ప్రభుత్వం నిస్సహాయంగా చూస్తుండిపోవడం క్షంతవ్యం కాదు. బాంబు బెదిరింపులకు మూల్యం ఎవరు చెల్లించాలి? ఒకటి కాదు, రెండు కాదు.. కచ్చితంగా దీని వెనుక ఆకతాయి చేష్టలు కాక కుట్ర కోణం ఉండివుంటుంది. విమానయాన రంగాన్ని కుదేలు చేయడం దీని లక్ష్యం కాకపోయివుండొచ్చు. కచ్చితంగా దీని పరిణామాల వల్ల త్వరలోనే ఓ కొత్త అంశం వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు.

## రాబోయే రోజులు మనవే




(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

శ్రీకాకుళం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును శ్రీకాకుళం ఐటీడీపీ ప్రతినిధి పెద్ది కవిత కుమారుడు సాయితేజ శుక్రవారం రాత్రి పార్టీ కార్యాలయంలో తన తల్లితో వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా సాయితేజను చంద్రబాబు ఏం చదువుతున్నావని ప్రశ్నించగా, బీటెక్ ఫైనలియరని బదులిచ్చారు. ఇంజినీరింగ్ పూర్తయ్యేసరికి తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, ఈలోగా అనేక కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమవుతాయని, బ్యాక్‌లాగ్‌లు లేకుండా చక్కగా చదువుకోవాలని సాయితేజను ఆశీర్వదించారు.

## ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు శనివారం ఆర్ అండ్ బి బంగళా వద్ద సాదరంగా వీడ్కోలు పలికారు. శ్రీకాకుళం జిల్లాలో పర్యటన ముగించుకుని తిరిగి అనకాపల్లి జిల్లాకు ఆర్ అండ్ బి బంగళా నుంచి హెలీకాప్టర్‌లో ఉదయం 10.40 గంటలకు బయలుదేరారు. వీడ్కోలు పలికిన వారిలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, ఎమ్మెల్యేలు గొండు శంకర్, కూన రవికుమార్, బెందాళం అశోక్, బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఐటీడీఏ పీవో యశ్వంత్ రెడ్డి, ఆర్డీవో కె.సాయి ప్రత్యూష, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, జెడ్పీ మాజీ అధ్యక్షురాలు చౌదరి ధనలక్ష్మి, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.




**మహానటి.. సీతారామం చిత్రాలతో తెలుగులో మంచి గుర్తింపు సంపాదించిన మలయాళ నటుడు.. దుల్కర్ సల్మాన్. 'తొలిప్రేమ'.. 'సర్' చిత్రాలతో దర్శకుడిగా వెంకీ అట్లూరి కూడా తన ప్రతిభను చాటాడు. వీళ్లిద్దరి క్రేజీ కాంబినేషన్లో తెరకెక్కిన చిత్రం.. లక్కీ భాస్కర్. ఆసక్తికర టీజర్.. ట్రైలర్లతో అంచనాలను పెంచిన ఈ చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.**

### కథనం- విశ్లేషణ:

సినిమా తీసిన ప్రతి ఒక్కరూ తమ చిత్రం గురించి చాలా గొప్పగానే చెప్పుకుంటారు. విడుదల ముంగిట పెద్ద పెద్ద స్టేట్మెంట్స్ ఇచ్చేస్తుంటారు. సితార ఎంటర్టైన్మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ సైతం ఇటీవల 'లక్కీ భాస్కర్' గురించి ఇలాంటి స్టేట్మెంటే ఇచ్చాడు. తమ సినిమాలో మిస్టేక్స్ అంటూ ఏమీ లేవని.. అలా ఉన్నాయని కనిపెడితే పార్టీ ఇస్తా అంటూ సవాలు విసిరాడు. సినిమా అన్నాక తప్పులుండవా.. లోపాలు ఎంచలేమా అని చాలామంది 'లక్కీ భాస్కర్' థియేటర్లలో కూర్చుంటారు కానీ.. శుభం కార్డు పడే సమయానికి నాగవంశీ మాటల్లో అతిశయోక్తి లేదని అంగీకరించాల్సిందే. ఈ సినిమా ఎన్ని వసూళ్లు సాధిస్తుంది.. ఈ జానర్ అందరికీ నచ్చుతుందా.. కమర్షియల్ గా దీని రీచ్ ఏ స్థాయిలో ఉంటుంది.. ఈ అంశాలన్నీ పక్కన పెడితే తాను ఎంచుకున్న జానర్లో 'పర్ఫెక్ట్' అనిపించే సినిమా తీశాడు వెంకీ అట్లూరి. తెలుగులో ఫైనాన్షియల్ క్రైమ్స్ మీద వచ్చిన థ్రిల్లర్స్ ఆల్ టైం బెస్ట్ థ్రిల్లర్ సినిమాల్లో ఒకటిగా 'లక్కీ భాస్కర్' నిలుస్తుంది.. ఈ జానర్లో దీన్నొక బెంచ్ మార్క్ లాగా చూస్తారు అనడంలో సందేహం లేదు. బాలీవుడ్ వాళ్లు మాత్రమే తీయగలరు అనుకునే కథాంశంతో తెలుగు సినిమా గర్వంగా చెప్పుకునే సినిమాను అందించాడు వెంకీ. 'స్కామ్ 1992' వెబ్ సిరీస్ చూసి స్ఫూర్తి పొందాడో ఏమో.. అందులో ఒక ఉపకథలా అనిపించే స్టోరీతో అంతకుమించి జనరంజకంగా సినిమా తీశాడీ యువ దర్శకుడు.

తొలి సన్నివేశం నుంచే ప్రేక్షకుడిని కథలో ఇన్వాల్వ్ చేయించే 'లక్కీ భాస్కర్'.. ఎక్కడా బిగి సడలకుండా.. చివరికి వరకు అదే టెంపోను కొనసాగించి ప్రేక్షకులను చూపు తిప్పుకోనివ్వదు. వెంకీ అట్లూరి నీట్ గా ఓ కథను చెప్పాడు. కథను అనుసరించే ఏదైనా చేశాడు. అందులో భాగంగానే అన్ని ఎమోషన్లూ పండాయి. హర్షద్ మెహతా కథేంటో మనకు తెలుసు. అతనంత పెద్ద స్కామ్ చేయడానికి తెర వెనుక చాలామందే సహకరించే ఉంటారు. అలాంటి ఓ వ్యక్తి కల్పిత కథను 'లక్కీ భాస్కర్'లో చూస్తాం. ఆ వ్యక్తి జర్నీని ప్రతి ప్రేక్షకుడూ కనెక్ట్ అయ్యేలా చాలా ఆసక్తికరంగా చూపించాడు దర్శకుడు. బాధ్యతల వలయంలో చిక్కుకుపోయిన ఓ మామూలు మధ్యతరగతి వ్యక్తి నిస్సహాయ స్థితికి చేరుకున్న స్థితిలో తనకు దొరికిన ఓ చిన్న అవకాశాన్ని పట్టుకుని ఎలా పైకి ఎదిగాడు.. ఆ ఎదుగుదలలో వ్యక్తిగా పతనం అయిపోతున్న దశలో తన తప్పు తెలుసుకుని దాన్ని ఎలా సరిదిద్దుకుని తనకు కథకు గొప్ప ముగింపు ఇచ్చుకున్నాడో ఇందులో చూస్తాం.

80, 90 దశకాల నాటి కాలంలో ముంబయి నేపథ్యంలో సాగే ఈ కథకు అథెంటిసిటీ తీసుకొచ్చేలా పర్ఫెక్ట్ సెటప్ సిద్ధం చేసుకోవడంతో చాలా త్వరగా ఆ వాతావరణంలోకి వెళ్లిపోతాం. ఇక భాస్కర్ ప్రపంచంలోకి వెళ్లిపోయి తనతో పాటు ట్రావెల్ చేయడానికి కూడా ఎంతో సమయం పట్టదు. హీరో పాత్ర తప్పు చేస్తున్నా దాన్ని ప్రేక్షకుడు నిరాకరించని విధంగా ఆ పాత్ర చుట్టూ పరిస్థితులను కల్పించడం ద్వారా తర్వాత వచ్చే సన్నివేశాలను జస్టిఫై చేశాడు. హీరోలో రియలైజేషన్ వచ్చే సన్నివేశాలు బాగా పండాయి. హీరో ఓడిపోయినట్లుగా చూపించడంతో ఒక దశలో సినిమా భారంగా మారి ప్రేక్షకుడు డల్ అవుతారు. కానీ కొంచెం సినిమాటిక్ లిబర్టీ తీసుకుని క్లైమాక్సులో మాంచి జోష్ ఇచ్చాడు వెంకీ. 'స్కామ్ 1992' చూసిన వాళ్లకు ఇది కొత్తగా అనిపించకపోవచ్చు. కమర్షియల్ గా దీని రీచ్ ఎంత వరకు ఉంటుందనే సందేహాలు కలుగుతాయి. కానీ ట్రైలర్ చూసి ఆసక్తి ప్రదర్శించిన వారికి మాత్రం 'లక్కీ భాస్కర్' విందు భోజనం లాంటి సినిమా.

– తుపాకి.కామ్ సౌజన్యంతో...

**సాంకేతిక వర్గం:** జి.వి.ప్రకాష్ కుమార్ ఇలాంటి ఇంటెన్స్ సినిమాలకు అదిరిపోయే బ్యాగ్రౌండ్ స్కోర్ ఇస్తాడని పేరును మరోసారి నిలబెట్టుకున్నాడు. తన బ్యాగ్రౌండ్ స్కోర్ సన్నివేశాలను ఎలివేట్ చేయడంలో.. కథలో ఉత్కంఠను పెంచడంలో కీలక పాత్ర పోషించింది. జి.వి. పాటలు కూడా బాగున్నాయి. అవి కథలో ఇమిడిపోయాయి. నిమిష్ రవి ఛాయాగ్రహణం చాలా బాగుంది. ప్రేక్షకులను వేరే ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఉన్నాయి విజువల్స్. ప్రొడక్షన్ డిజైన్ కూడా చాలా బాగా చేశారు. ఈ విషయంలో బాలీవుడ్ సినిమాల్లో కనిపించే పర్ఫెక్షన్ చూడొచ్చు. నిర్మాణ విలువలు బాగున్నాయి. సినిమాలో మంచి క్వాలిటీ కనిపిస్తుంది. రచయితగా.. దర్శకుడిగా వెంకీ అట్లూరి తనను తాను కొత్తగా ఆవిష్కరించుకుని.. ప్రేక్షకులకూ కొత్త అనుభూతిని పంచాడు. అతడిలో ఇంత డెప్త్ ఉందా అనిపించేలా చేస్తుంది 'లక్కీ భాస్కర్'. తన కథకు 'స్కామ్ 1992' స్ఫూర్తి కావచ్చేమో కానీ.. అందులోంచే తీసుకున్న ఒక ఉపకథలా అనిపించే 'లక్కీ భాస్కర్' దాన్ని మించిన ఎంటర్టైనర్ గా మారింది. మంచి బిగితో కథ రాసుకుని.. బలమైన పాత్రలు డిజైన్ చేసుకుని.. రేసీ స్క్రీన్ ప్లేతో.. షార్ప్ డైలాగులతో సినిమాను పరుగులు పెట్టించాడు వెంకీ. తన కెరీర్లో ఇది బెస్ట్ వర్క్ అనడంలో మరో మాట లేదు.


### నటీనటులు:


దుల్కర్ సల్మాన్ ఫిల్మోగ్రఫీ చూస్తే.. అతను ఆషామాషీగా ఏ కథనూ ఒప్పుకోడని అర్థమవుతుంది. మలయాళంలో కల్ట్ మూవీస్ చేసిన అతను తెలుగులో సినిమా చేశాడంటే అందులో చాలా ప్రత్యేకత ఉంటుందనే భావించాలి. మహానటి.. సీతారామం చిత్రాల్లో ఆ ప్రత్యేకత చూడవచ్చు. పరభాషా నటుడు అనే ఫీలింగ్ రాకుండా ఆ చిత్రాల్లో అద్భుతంగా తన పాత్రలను పోషించిన దుల్కర్.. 'లక్కీ భాస్కర్'తో ఇంకొన్ని మెట్లు ఎక్కేశాడు. భాస్కర్ అనే పాత్ర తప్ప దుల్కర్ కనిపించడు ఈ చిత్రంలో. అంత బాగా ఆ పాత్రలో ఒదిగిపోయాడు. ప్రేక్షకులను ఆ పాత్రతో పాటు ట్రావెల్ చేయించాడు. తన లుక్.. బాడీ లాంగ్వేజ్.. హావభావాలు అన్నీ కూడా పర్ఫెక్ట్‌గా కుదిరాయి భాస్కర్ పాత్రకు. తన కెరీర్లో 'ది బెస్ట్' క్యారెక్టర్లలో ఇదొకటిగా నిలిచేలా అద్భుతంగా ఆ పాత్రను పండించాడు. మీనాక్షి చౌదరిని ఒక గ్లామర్ డాల్‌లాగా చూస్తున్న ప్రేక్షకులకు తనలోని మంచి నటి ఈ సినిమాతో పరిచయం అవుతుంది. ఒక వ్యక్తిత్వం ఉన్న మధ్య తరగతి ఇల్లాలిగా ఆమె చాలా బాగా నటించింది. కథలో కీలక మలుపులకు దారి తీసే సన్నివేశాల్లో మీనాక్షి నటన స్టాండౌట్ గా నిలుస్తుంది. ఈ సినిమా తర్వాత మీనాక్షిని చూసే దృష్టికోణమే మారిపోవచ్చు. రాజ్ కుమార్ కసిరెడ్డి హీరో ఫ్రెండు పాత్రలో రాణించాడు. సీరియస్‌గా సాగే సినిమాలో అతను అక్కడక్కడా కొంచెం కామెడీ టచ్ ఇచ్చాడు. టిను ఆనంద్.. సచిన్ ఖేద్కర్ తమ పాత్రల పరిధిలో బాగా చేశారు. సీబీఐ అధికారి పాత్రలో సాయికుమార్ కూడా ఓకే.


### కథ:

ఇది 1980-90 దశకాల మధ్య నడిచే కథ. భాస్కర్ కుమార్ (దుల్కర్ సల్మాన్) ముంబయిలో మగధ అనే ప్రైవేటు బ్యాంకులో జూనియర్ అసిస్టెంటుగా పని చేస్తుంటాడు. అతడికి కుటుంబంలో చాలా బాధ్యతలుంటాయి. జీతం సరిపోక అప్పులు చేస్తూ వాటిని తీర్చలేక సతమతం అవుతుంటాడు. బ్యాంకులో ఉద్యోగంతో పాటు చిన్న పార్ట్ టైం పని చేసినా ఆదాయం సరిపోదు. కష్టపడి పని చేసినా ఉద్యోగంలో పదోన్నతి కూడా పొందలేకపోతున్న అతను ఒక రోజు అనూహ్య నిర్ణయం తీసుకుంటాడు. బ్యాంకులో డబ్బుతో ఒక ఇల్లీగల్ బిజినెస్ మొదలుపెడతాడు. దాని ద్వారా బాగానే డబ్బులు సంపాదిస్తాడు. రిస్కుతో కూడుకున్న ఈ పని వల్ల భాస్కర్ జీవితంలో అనూహ్య మార్పులు వస్తాయి. ఒక దశలో సీబీఐ అధికారుల కన్ను భాస్కర్ మీద పడుతుంది. అతను సంపాదించిన డబ్బుల లెక్క చూసి అధికారులు షాకవుతారు. ఇంతకీ అధికారులు భాస్కర్ గురించి తెలుసుకున్న విషయాలేంటి.. చివరికి ఈ స్కాం నుంచి భాస్కర్ బయటపడ్డాడా లేదా అన్నది మిగతా కథ.

# ది విన్నర్!






## వికలాంగ విద్యార్థికి ట్రైసైకిల్ బహూకరణ



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

పొందూరు మండలం దళ్లవలస గ్రామానికి చెందిన హరిబాబు, రమణమ్మల కుమారుడు బి.జస్వంత్ అంగవైకల్యంతో బాధపడుతూ ఎస్ఎస్‌సీలో ప్రతిభ చూపి, ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటీ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. జస్వంత్ తల్లిదండ్రులు రోజువారీ కూలీలు కావటంతో వచ్చిన అరకొర డబ్బులతో కుమారుడ్ని అతి కష్టంతో చదివిస్తున్నారు. జస్వంత్‌కు మూడు చక్రాల కుర్చీ అవసరమని భావించిన ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటీ యోగ గురువు టి.ధనుంజయ రావు, స్థానిక ఎమెర్జెన్సీ బ్లడ్ సర్వీస్ ద్వారా ఎన్నో చక్రాల కుర్చీలను అందించిన నంది ఉమా శంకర్‌ను సంప్రదించారు. స్పందించిన ఆయన తన వాట్సాప్ స్టేటస్‌లో పెట్టగా, శ్రీకాకుళం స్థానిక బ్యాంకర్స్ కాలనీలో నివాసముంటూ, ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయంలో అసోసియేట్‌గా విధులు నిర్వర్తిస్తున్న నల్ల గౌతమి స్పందించారు. జస్వంత్‌కు మూడు చక్రాల కుర్చీని శనివారం ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటీ కళాశాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జస్వంత్, తండ్రి హరి బాబు, దాత గౌతమి, వ్యాయామ ఉపాధ్యాయులు దిలీప్, ఎమెర్జెన్సీ బ్లడ్ సర్వీస్ నంది ఉమా శంకర్, జి.పవన్ కుమార్, జస్వంత్ స్నేహితుడు జైచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రన్నకు బాబు నివాళి



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

దివగంత కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు 12వ వర్ధంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు. శనివారం స్థానిక ఆర్ & బీ బంగ్లా వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎర్రన్న చిత్రపటానికి సీఎం చంద్రబాబు పూలమాల వేసి ఎర్రన్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, ఎమ్మెల్యేలు కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి, మామిడి గోవిందరావు, గౌతు శిరీష, బెందాళం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మాడలో ఎర్రన్న వర్ధంతి

(సత్యంన్యూస్, టెక్కలి)

కీర్తిశేషులు, దివగంత కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు 12వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం కోటబొమ్మాళి మండలం నిమ్మాడ గ్రామంలో కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఎర్రన్న ఘాట్ వద్ద ఉన్న ఎర్రన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎర్రన్నను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, మామిడి గోవిందరావు, గౌతు శిరీష, బెందాళం అశోక్, కింజరాపు సోదరులు ప్రభాకరరావు, హరిప్రసాద్, బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి సౌజన్యంతో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ప్రపంచ ఫోటో జర్నలిజం దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా విజయవాడలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ కె.మన్మధరావు చేతుల మీదుగా గోల్డ్‌మెడల్, ప్రశంస పత్రాన్ని సాక్షి ఫొటోగ్రాఫర్ శివశంకర్ అందుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు హాజరయ్యారు.

- సత్యంన్యూస్, విజయవాడ

## వైద్యుల పరిరక్షణ చట్టాన్ని కఠినతరం చేయాలి



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

రాష్ట్రంలో అమలులో ఉన్న వైద్యుల పరిరక్షణ చట్టం నంబర్ 11 లో కొన్ని మార్పులుచేసి చట్టాన్ని కఠినతరం చేయాల్సిన అవశ్యకతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. శ్రీకాకుళం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేరళ, కర్ణాటక తరహా చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేసి వైద్యులకు రక్షణ కల్పించమని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ జయచంద్రనాయుడు, శ్రీకాకుళం ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ సనపల నరసింహమూర్తి, సెక్రటరీ డాక్టర్ గొండు గంగాధర్, డాక్టర్ శ్రీనివాసనాయుడు పాల్గొన్నారు

## చంద్రబాబు గారూ.. సంపద సృష్టి ఇదేనా?

(సత్యంన్యూస్, నరసన్నపేట)

నయవంచనకు మారుపేరైన బాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలన్నీ విపరీతంగా పెంచేసి సామాన్యుడి నడ్డి విరుస్తున్నారని వైకాపా జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఎద్దేవా చేశారు. బాబు జిల్లా పర్యటన కల్లబొల్లి కబుర్లకే పరిమితమైందని విమర్శించారు. అధికారంలోకి వస్తే కరెంట్‌బిల్లులు పెంచబోమని హామీ ఇచ్చి పట్టుమని నాలుగు నెలలు కూడా నిండక ముందే మాట తప్పారని, వాహనాల పన్నులను ఒక్కసారిగా పెంచేసారని, మందు రేట్లు విషయంలో మాట తప్పారని కృష్ణదాస్ దుయ్యబట్టారు.

## కలిశెట్టి చొరవతో సీఎంకు శాంతాకల్యాణ్ నిలయం అర్జీ



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

శ్రీకాకుళం జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ ఎదురుగా ఉన్న శాంతా కళ్యాణ్ అనురాగ నిలయం అనాధ శరణాలయం పిల్లలు, పెద్దలు వారి అర్జీని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు చొరవతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కాన్వాయ్‌ని అందించారు. ఈ సందర్భంగా అక్కడున్న పిల్లలు, వృద్ధులు వారి సమస్యలను సీఎం చంద్రబాబుకు అర్జీ ద్వారా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్నవారు ఎంపీ అప్పలనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీ అప్పలనాయుడు అనాధ శరణాలయానికి వెళ్లి అక్కడ నివసిస్తున్న వారి బాగోగులు తెలుసుకొని, ప్రభుత్వం తరపున ఆ అనాధ శరణాలయాన్ని అభివృద్ధి చేసేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే నోటికొచ్చినట్లు మాట్లాడటం తగదు

(సత్యంన్యూస్, ఆమదాలవలస)

కూటమి ప్రభుత్వంలో మంత్రి పదవి ఆశించి భంగపడిన ఎమ్మెల్యే కూన రవికుమార్ నోటికొచ్చినట్లు మాట్లాడటం తగదని వైకాపా యువ నాయకుడు తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. శుక్రవారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. రాజకీయాలకు వక్రభాష చెప్పేలా ఎమ్మెల్యే వ్యవహార తీరును కూటమి పక్షనేతలే అసహ్యించుకుంటున్నారని, ఇప్పటికైనా ఎమ్మెల్యే తన పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. మైకులు కనిపిస్తే మైకం కమ్మేలా మాట్లాడుతూ నియోజకవర్గానికి అప్రదిష్ట మూటకట్టేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర రాజకీయాల్లోనే తమ్మినేని సీతారాం ఒక బ్రాండ్ అని, అటువంటి వ్యక్తిపై అడ్డదిడ్డమైన ప్రేలాపనలు చేయటం సరికాదన్నారు. ఆయనకు రాజకీయ భిక్ష పెట్టింది తమ్మినేని సీతారాం అని మర్చిపోకూడదన్నారు. తోడ పుట్టిన తమ్ముడని ప్రేమాభిమానాలు పంచిన సోదరికి ఉసురుపెట్టారని నాగ్ ఆరోపించారు.



వైఎస్ కుటుంబ తగాదాల గురించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే తన సొంత సోదరి ఆస్తిపాస్తుల విషయంలో ఎలా వ్యవహరించారో గుర్తు తెచ్చుకోవాలన్నారు. ఇప్పటికైనా హుందాతనమైన రాజకీయాలు చేయాలన్నారు. ఎమ్మెల్యే వేధింపులు తట్టుకోలేక పలువురు వ్యాపారస్తులు పట్టణం విడిచి వెళ్లిపోయేందుకు సిద్ధపడుతున్నారని, చిన్న స్థాయి వ్యాపారాలు కూడా ఇతని దాష్టికానికి హడలిపోతున్నారని విమర్శించారు. ఇదే పద్ధతి కొనసాగితే రానున్న రోజుల్లో నియోజకవర్గ ప్రజానీకమే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.



ఇచ్ఛాపురం నియోజకవర్గం ఈదుపురం గ్రామంలో శుక్రవారం పర్యటన నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

– సత్యంన్యూస్, ఇచ్ఛాపురం

SriAaKaSa
YOUR TRUSTED PARTNER IN THE DISTANCE EDUCATION SECTOR.
Join our Earn while Learn program and get a job within 40 days after joining.
LAST DATE: AUGUST-28
91330 06999 Courses 92466 36411
10th, Intermediate
BA (all groups), B.Com, BLISc, B.SC (all groups),
BBA, BCA (with Market trending specialisations)
MA (all subjects), M. Com, MBA, MCA,
M. SC (All Subjects), MLISc, M.Tech
Computer Applications, Cyber Security, Digital Marketing, Hospital Management, Tourism Management

ఎం.ఇర్షాద్
USHA
ఆథరైజ్డ్ డీలర్స్
షాప్: 08942-229343
సెల్: 95731 43409
ఎ.కె. ఎంటర్‌ప్రైజెస్
ఉషా సెవింగ్ మిషన్స్, ఆఫీస్ ఫర్నిచర్..
అన్ని రకాల సివింగ్ మిషిన్లు, ఫేషన్ మేకర్స్, ఎంబ్రాయిడరీ మిషిన్లు, స్పేర్స్ పోలీష్
రాజా కాంప్లెక్స్, కరెంట్ ఆఫీసు ఎదురుగా, జి.టి. రోడ్డు, శ్రీకాకుళం - 532 001

SAI OPTICIANS
సరస్వతి మహల్ ఎదురుగా, శ్రీకాకుళం
ప్రొప్రయిటర్: బి.రమణమూర్తి
సెల్: 94407 59739
బ్రాంచ్ ఆఫీస్: గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజ్ రోడ్డు, శ్రీకాకుళం, సెల్: 94407 59739

MNM
బెంగుళూర్ అయ్యంగార్
బేకరి
BSNL ఆఫీస్ ప్రక్కన, జి.టి. రోడ్డు, శ్రీకాకుళం
సెల్: 76759 18522

మెట్రో సోఫా వర్క్స్
అన్ని రకముల సోఫాలు, ఫర్నిచర్ మేనుఫేక్చర్స్ (హోల్‌సేల్ & రిటైల్)
షాపు నెంబరు 1, కొన్నవీధి, వన్‌వే ట్రాఫిక్ రోడ్డు, మాధవ మోటార్స్ దరి, శ్రీకాకుళం
సెల్: 83094 81129

SSJ
శ్రీ స్వర్ణ జ్యూయలరీ
ప్రొ: వాళ్ళ కిరణ్‌కుమార్
99636 89666, 90009 07133
జి.టి. రోడ్డు, శ్రీకాకుళం
E-mail: sriswarnajewelleries@gmail.com

జై శ్రీమన్నారాయణ
శ్రీ క్రిష్ణ ఆన్‌లైన్ సర్వీసెస్
మావద్ద అన్ని రకముల జాబ్ అప్లికేషన్స్ ఆన్‌లైన్ చేయబడును.
సెల్: 93938 41308
రైల్వే రిజర్వేషన్లు, బస్ రిజర్వేషన్ సదుపాయం కలదు.

Siva Srinivasa
Sofa Emporium
Lade Chandra Sekhar Rao
Ph. No: 94401 21710
63053 35395, sekharlifestyle99@gmail.com
Near Surya Mahal Theatre
Women's College Road,
Srikakulam - 532 001



# దీపావళి కానుకగా
# మహిళల సేవలో
# దీపం-2

సూపర్ 6

సంవత్సరానికి
**3 సిలిండర్లు ఉచితం**






| | | | |
|---|---|---|---|
| అక్టోబర్ 29వ తేదీ నుంచి గ్యాస్ బుకింగ్ ప్రారంభం | బుకింగ్ కన్ఫర్మ్ అయ్యాక పట్టణాల్లో 24 గంటలు, గ్రామాల్లో 48 గంటల్లో సిలిండర్ డెలివరీ అవుతుంది | గ్యాస్ సిలిండర్ ధరను లబ్ధిదారులు డెలివరీ సమయంలో చెల్లిస్తే.. ఆ సొమ్మును 48 గంటల్లో తిరిగి వారి బ్యాంక్ అకౌంట్‌లో జమ చేస్తారు | ప్రభుత్వానికి ఏటా సుమారు రూ. 2,684 కోట్ల ఖర్చు. ఐదేళ్ళలో రూ. 13,423 కోట్లు. |

లబ్ధిదారులు మార్చి 31, 2025లోపు ఎప్పుడైనా బుకింగ్ చేసుకుని మొదటి ఉచిత సిలిండర్ పొందవచ్చు.
5 నెలల సమయం ఉన్నందున లబ్ధిదారులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా
**టోల్ ఫ్రీ నెంబర్**
**1967కు**
ఫోన్ చేయండి. లేదా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజావేదిక) లేదా గ్రామ/ వార్డు సచివాలయాలలో సంప్రదించండి.

Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.